ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శుక్రవారం 17 జూలై 2026

## చుడా భూములను పరిశీలించిన జేసీ


భూములను పరిశీలిస్తున్న జేసి ఆదర్శ రాజేంద్రన్

**పీలేరు, జూలై 16 ప్రభాతవార్త:**
స్థానిక ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ని చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ (చుడా) భూములను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ పరిశీలించారు. నాలుగేళ్ళ క్రితం టౌన్షిప్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కు 30 ఎకరాలు కేటాయించింది. అందులో లేఅవుట్ వేసి మధ్యతరహా ఆదాయం కల్గిన వారికి విక్రయించాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అయితే పలు కారణాలతో ఆ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో గురువారం చిత్తూరు జేసీ పరిశీలించారు. ప్రభుత్వం నుంచి అందిన కేటాయింపులు. ఉత్తర్వులు. భూరికార్డులు. సరిహద్దు తదితర వివరాలపై ఆరా తీశారు. ప్రస్తుతం వెలుస్తున్న పరిశ్రమలు. ఆటో నగర్ లో ఏరాటు చేసిన వివిధ గ్యారేజ్ల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థ మురగయ్య. సర్వేయర్ రెడ్డిశేఖర్, వీఆర్వోలు ఎల్లప్ప, సిద్ధయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడి పై మూకుమ్మడి దాడి



**మదనపల్లెక్రైం, జూలై 16 ప్రభాతవార్త.**
దళిత యువకుడిపై కొందరు యువకులు కులం పేరుతో దూషించి దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి పెద్దమండ్యం మండలంలో జరిగింది. బాధితుడి కథనం మేరకు.. చిన్న మండ్యం మండలం, కలిబండ దళితవాడకు చెందిన వెంకట్రమణ కుమారుడు పి.ఆంజినేయులు (25) బుధవారం సాయంత్రం పెద్దమండ్యం దళితవాడలో ఉన్న అక్క గంగాదేవి ఇంటికి వెళ్లి, తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు రాత్రి బస్సు కోసం రోడ్డుపైకి వెళ్లాడు. ఆ సమయంలో అటుగా వచ్చిన ఆటో ఆపగా అందులో ఉన్న డ్రైవర్ తాను దళితున్ని ఆటోలో ఎక్కించుకోనని తెలపడంతో, కులం ప్రస్తావన తేవటం పద్ధతి కాదని తాను హెచ్చరించడంతో, వారు తనపై దాడికి పాల్పడ్డారని ఆంజనేయులు తెలిపాడు. అనంతరం ఆ యువకులు తన అక్క ఇంటికి వచ్చి మరోసారి కులం పేరుతో దూషించి, తమతో పెట్టుకుంటే చంపేస్తామని బెదిరించారని బాధితుడు ఆరోపించాడు. గాయపడిన బాధితున్ని కుటుంబ సభ్యులు 108 లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షి ంచిన వైద్యులు ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం బదులు

# కొత్త ప్రాజెక్టు..!

వార్త ప్రత్యేకం


ప్రాజెక్టు నిర్మాణానికి కొత్త ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నిపుణుల బృందం

**చెయ్యేరు నదిలో స్థలాన్ని పరిశీలించిన జిఎస్ఐ మాజీ డైరెక్టర్ నిపుణుల బృందం**
**సుదీర్ఘ అధ్యయనం తర్వాత పునరాలోచన**
**నది గర్భంలో ఇసుక లోతు పరిశీలించాలని ఆదేశం**
**సిడబ్ల్యుసి చైర్మన్ ఎం.ఎస్.శరవణకుమార్ : అన్నమయ్య ప్రాజెక్టు పై ఆరా**

**రాజంపేట, జూలై 16 ప్రభాతవార్త.**
అన్నమయ్య పునర్నిర్మానంలో కీలకమైన పరిణామం చేసుకుంటుందా? మూడేళ్లుగా అధ్యయనంలోనే ఉన్న ప్రాజెక్టునిర్మాణ విషయంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఆలోచనలో పడిందా? అన్ని కుదిరితే కోట్టుకపోయినా అన్నమయ్య ప్రాజెక్టు బదులు కొత్త ప్రాజెక్టు నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తుందా? పాత ప్రాజెక్ట్ నిర్మించే వ్యయం కంటే కొత్త ప్రాజెక్టు నిర్మాణానికి తక్కువే అవుతుందా? రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణానికి నియమించిన నిపుణుల కమిటీ భిన్నం సుదీర్ఘ అధ్యయనం తర్వాత కొత్త ప్రాజెక్టు ఎందుకు కట్టకూడదని భావించిందా? పాత ప్రాజెక్ట్ నిర్మాణంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే దానికంటే కొత్త ప్రాజెక్టు కట్టేందుకు అన్ని అనుకూలిస్తే ?మంచిదనే నిర్ణయానికి వచ్చిందా? అందుకే రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీలోని సభ్యుడు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆకస్మికంగా మాజీ డైరెక్టర్ రాజు పరిశీలించారా? అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థం ఇటీవలే ఖరారైంది. నీటి విడుదల సామర్థం పై చెన్నై ఐఐటి నిపుణులు నివేదిక తర్వాత సీడబ్ల్యూసి అధికారులతో పలుమార్లు చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన టెక్నికల్ ఎక్స్పర్ట్ కమిటీ డిశ్చార్జి పై నిర్ణయం తీసుకుని విషయం తెలిసిందే. అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థం 4.75 లక్షల క్యూ సెక్కులుగా ఖరారు చేశారు. దీంతో ఇక ప్రాజెక్టు నిర్మాణానికి కేవలం డిజైన్ మాత్రమే ఖరారు చేయాల్సి వచ్చింది. దీంతో నిపుణుల బృందం తర్జన బర్జన పడినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇంత కసరత్తు చేసి చేసి తీరా నిర్మాణంలో సమస్యలు వస్తే పరిస్థితి ఎలా అని ఆలోచించినట్లు తెలుస్తోంది. చెన్నై ఐఐటి నిపుణులు గత 20 సంవత్సరాలలో వాతావరణ శాఖ గణాంకాలు విశ్లేషణ తర్వాత, ప్రాజెక్టుకు ఇప్పటివరకు వచ్చిన వరదలు అధ్యయనం చేసిన తర్వాత నీటి విడుదల సామర్థం4.11 లక్షల క్యూసెక్కులుగా నివేదిక ఇచ్చింది. ఆ తర్వాత అధికారులు వేర్వేరు విధానాలలో అధ్యయనం చేశారు. పూణేలోని సిడబ్ల్యుసి అధికారులతో చర్చించారు. చర్చల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన టెక్నికల్ కమిటీ డైరెక్టర్ రమేష్ కుమార్, సిఈ సిడిఓ తిరుమలరావు, జియాలజీ నిపుణుడు ఎం రాజు, కడప చీఫ్ ఇంజనీర్ రవికిరణ్ సమావేశమై ప్రాజెక్ట్ నీటి విడుదల సామర్థం 4.75 లక్షలు గా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జలవనరుల శాఖ రాష్ట్ర సలహాదారుడు వెంకటేశ్వరులకు నివేదిక పంపారు. ఆ తర్వాతనే కొత్త ప్రాజెక్టు నిర్మించడానికి ప్రస్తుత ప్రాజెక్టు నిర్మాణానికి సమీపంలో ఎక్కడైనా అలువుగా ఉందా అని పరిశీలించాలని ప్రభుత్వం సమాచారం. గతంలో కూడా జియాలజిస్ట్ రాజు గత ఏడాది సెప్టెంబర్ 8న ఇప్పుడున్న కమిటీతో కలిసి పరిశీలించి వెళ్లారు. అప్పుడు కూడా ప్రత్యామ్నాయంగా కొత్త ప్రాజెక్టు కట్టాలని ఆదేశిస్తే అల్లం కూడా నాడు పరిశీలించినట్లు సమాచారం. అప్పటి పరిశీలన మేరకే తాజాగా బుధవారం ప్రాజెక్టును పరిశీలించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు నుంచి 1.30 కిలోమీటర్ల దూరంలో ప్రాజెక్టు నిర్మాణానికి అనువుగా రెండు కొండల మధ్య స్థలం ఉన్నట్లు పరిశీలించారు. రెండు కొండల మధ్య దూరం 250 మీటర్ల మాత్రమే వెడల్పు ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే ఈ స్థలాన్ని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. రెండు కొండల వైపు రాతి పొరలు కూడా జియాలజిస్ట్ రాజు పరిశీలించారు. అందుకే ఈ ప్రాంతంలో సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. నదీ గర్భంలో ఇసుక ఎంత లోతులో ఉందో పరిశీలిస్తారు. సాయిల్ టెస్ట్ చేస్తారు. తక్కువ ఉన్నట్లయితే ఈ స్థలాన్ని ఎంపిక చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే స్పిల్ వే నిర్మాణం తో పాటు మిగతా రెండు కొండల ..మిగతా 2పేజీలో

## విరూపాక్షమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి



**రాయచోటి, జూలై, ప్రభాతవార్త :**
చిన్నమండెం మండలం పడమటి కోన గ్రామం (బోరెడ్డిగారిపల్లి)లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ విరూపాక్షమ్మ తల్లి ఉత్సవాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞం, హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి కుటుంబం భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించారు.ఉత్సవాలకు విచ్చేసిన గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువతతో మంత్రి ఆప్యాయంగా పలకరించి వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గుడిబండ రైతులకు విద్యుత్ సమస్యల నుంచి ఊరట..

**ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో 5 ఎంవీఏ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం**
**అధిక లోడుకు శాశ్వత పరిష్కారం.. రైతుల ఆనందం**



**పీలేరు జూలై 16 ప్రభాతవార్త:**
పీలేరు నియోజకవర్గంలోని గుడిబండ గ్రామంపై ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ మరోసారి స్పష్టమైంది.గుడిబండ సబ్‌స్టేషన్ పరిధిలో అధిక విద్యుత్ లోడు కారణంగా గత కొంతకాలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ మోటార్లకు సరైన విద్యుత్ సరఫరా లేకపోవడం, తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడటం వల్ల సాగు పనులు ప్రభావితమవుతున్నాయి.ఈ సమస్యను రైతులు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఎమ్మెల్యే చొరవతో గుడిబండ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థం గల కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల సబ్‌స్టేషన్‌పై ఉన్న అధిక లోడు తగ్గడంతో పాటు రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందే అవకాశం ఏర్పడింది. దీంతో వ్యవసాయ పనులు సజావుగా సాగేందుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు విద్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఆర్టీ ఈఈ విజయభాస్కర్, కన్‌స్ట్రక్షన్ ఈఈ శ్రీనివాసులు, డీఈఈ రమణారెడ్డి, వాయల్పాడు ఏఈ రాజశేఖర్, కలకడ ఏఈ అరుణ్ కుమార్, ఆపరేషన్ ఏఈఈ సుబ్రమణ్యం, ఎల్ఐ మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ రెడ్డి, పీరయ్య, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్తులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి మాట్లాడుతూ, గుడిబండ గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, గ్రామ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కారం చూపిస్తున్నారని కొనియాడారు. రైతుల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ విద్యుత్, రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల పంటలకు సకాలంలో నీరు అందించి మెరుగైన దిగుబడులు సాధించగలమనే ఆశాభావం వ్యక్తం చేశారు. గుడిబండ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇదే విధంగా అండగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షి ంచారు.

## ప్రైవేటు వాహనాలకు అడ్డాగా మారిన ఆర్ అండ్ బి బంగ్లా

**పట్టించుకోని ప్రభుత్వ సిబ్బంది**



**బద్వేలు, జూలై 16, ప్రభాతవార్త**
పట్టణంలోని మైదుకూరు రోడ్డు లో గల ఆర్ అండ్ బి బంగ్లా ప్రైవే టు వాహనాలకు అడ్డాగా మారిం ది. బంగ్లా ప్రాంగణంలో ప్రైవేట్ వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారంటూ స్థానికులు అభ్యం తరం వ్యక్తం చేస్తున్నారు. పక్కనే సంబంధిత శాఖ అధికారులు ఉన్నప్పటికీ ఇవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభు త్వ కార్యాలయాల ప్రాంగణాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం సరి కాదని వారు పేర్కొంటున్నారు. అదే విధంగా, కొందరు అధికారుల పేర్లు చె ప్పుకుని ప్రభుత్వ బంగ్లాలోని గదులను వినియోగిస్తున్నారనే ఆరోపణలు కూ డా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రించిన వారిపై తగినచర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తుది దశలో ఉన్న పోలవరం పనులు

**ప్రధాని మోదీ కృషితో ప్రాజెక్టు సాకారం**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, శశి భూషణ్ రెడ్డి**



**పులివెందుల జూలై 16 ప్రభాత వార్త :**
ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టును గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డితో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు, పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తున్నారని, ఆ కృషిలో భాగంగానే పోలవరం ప్రాజెక్టు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకుందని పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్ర రైతాంగానికి శాశ్వత ప్రయోజనం చేకూరుతుందని, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది కీలక మలుపు అవుతుందని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష అని, "పోలవరం – మోదీవరం" అనే నినాదం రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శనలో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన బీజేపీ రాష్ట్ర, జిల్లా స్థాయి బాధ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ కూడా పోలవరం ప్రాజెక్టు పరిశీలనలో పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌పై మరోసారి అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు

**టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి. వీర ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, జూలై 16, ప్రభావతవార్త:**
రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై మరోసారి అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి వీర ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటనపై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతూ విమర్శలు చేయడంపై ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ లను విమర్శించే స్థాయి రాచమల్లుకు లేదని విరుచుకుపడ్డారు. కడప జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రాజకీయ దృష్టితో చూడకుండా, ప్రజలకు ఉపయోగపడే అంశాలుగా చూడాలని అన్నారు. పరిశ్రమల రాకతో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ కార్యకర్తలతో నిరంతరం అనుసంధానంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నాయకులపై వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరగాలని ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎంతో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు పార్టీ కార్యకర్తల విషయంలో మంచి మనసున్న నాయకుడు లోకేష్ అన్నారు. రాష్ట్ర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు తీసుకురావాలన్న సంకల్పం ఉన్న నాయకుడు లోకేష్ అయితే ఉన్న పరిశ్రమలను రాష్ట్రం విడిచి పంపించే నాయకుడు జగన్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు అలాంటి నాయకులను పట్టుకొని ఇష్టం వచ్చిన రీతిలో విమర్శలు చేయడం రాచమల్లుకు తగదు అన్నారు.

## మదనపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన వాయిదా

**మదనపల్లి జూలై 16 ప్రభాతవార్త**
మదనపల్లెలో 18న శనివారం జరగాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన వాయిదా పడినట్లు అధికార వర్గాలు ద్వారా తెలిసింది. అనివార్య కారణాల వలన వాయిదా పడిన ముఖ్యమంత్రి పర్యటన మళ్లీ ఈ నెలాఖరులో ఉంటుందని అధికారులు తెలిపారు. గత జూన్ నెలలో కూడా మదనపల్లి పర్యటన ఉండాల్సిన ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడిన విషయం తెలిసిందే. మదనపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన రెండుసార్లు వాయిదా పడడంతో కార్యకర్తల్లో నిరాశ నెలకొంది. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి చివరి క్షణంలో వాయిదా పడడంతో అధికారుల సైతం నిరాశకు గురయ్యారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**సిఎం పర్యటనను విజయవంతం చేయాలి**
**జిల్లా కలెక్టర్, ఎస్పి, ఎమ్మెల్యేలు**



**మదనపల్లె, జులై 16 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పి ధీరజ్‌కనుబిల్లిలు తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పర్యటనల సమన్వయకర్త కొందేటి వెంకటేష్‌లతో కలిసి జిల్లా కలెక్టర్, ఎస్పి, జాయింట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్లు వివిధశాఖల అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బిటి కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, వేంపల్లి గ్రామ సమీపంలోని ప్రజావేదిక, విష్టార్ ప్రాసెసింగ్ ఫుడ్ కంపెనీలో బయోవేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, జలధార కార్యక్రమంలో భాగంగా చీకలుబైలు–మేడిపల్లి వెంకటమ్మ చెరువులను సందర్శించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతను అత్యంత కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్ నుంచి వివిధ కార్యక్రమాల వేదికల వరకు సిఎం ప్రయాణించే మార్గమంతా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు సంబంధిత శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. ప్రజావేధిక వద్ద ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాటు, భారీక్రేడింగ్, వాహనాల పార్కింగ్, తాగునీటిసౌకర్యం, తాత్కాళిక మరుగుదొడ్లు, అగ్నిమాపక వాహనం, వైద్య, విద్యుత్, పారిశుద్ధ్య ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంచనీయ పరిస్థితులు తలెత్తకుండా అన్నిశాఖలు పరస్పరం సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్, ఎస్పిలు కోరారు. ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పి వెంకటాద్రి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమపై సీఎం డబ్బా వాయించుకోవడం హాస్యాస్పదం

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి, జూలై 16, ప్రభాతవార్త:**
పట్టిసీమపై ముఖ్యమంత్రి డబ్బు వాయించుకోవడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలవరం గ్రావిటీ ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే పట్టిసీమ ఎత్తిపోతల పథకం అవసరం ఉండేదే కాదని అన్నారు . పోలవరం కుడికాలువ ద్వారా గ్రావిటీ విధానంలో 80 టీఎంసీల గోదావరి నికర జలాలను కృష్ణా నదికి మళ్లించి కృష్ణా డెల్టా లోని ఆయకట్టుకు సాగు నీరు అందించే విధంగా పోలవరం ప్రాజెక్టు రూపకల్పన చేయబడింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే 2016 నాటికి పోలవరం ప్రాజెక్టు అన్ని విధాల పూర్తి అయి గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల గోదావరి నికరజలాలు కృష్ణా డెల్టాకు అంది ఉండేవి..అప్పుడు పట్టిసీమ ఎత్తిపోతల పథకం అవసరం ఉండేదే కాదు. పోలవరం గ్రావిటీ ప్రాజెక్టు కాగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం అని తులసి రెడ్డి అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రములోని టిడిపి,వైకాపా ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష ్యం చేసిన కారణంగా, అసాధారణ ఆలస్యమైన కారణంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం అవసరం వచ్చింది. పోలవరం సకాలంలో పూర్తయి ఉంటే పట్టిసీమ అవసరం ఉండేదే కాదు.ఇప్పటికైనా పోలవరం పూర్త య్యాక పట్టిసీమ పథకాన్ని మూసివేయాల్సిందే. ఈ వాస్తవాలను చెప్పకుండా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏదో ఘనకార్యం చేసినట్లు ముఖ్యమంత్రి గారు చెప్పుకోవడం హాస్యాస్పదమని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. విద్యుత్ భారం మోప లేదనడం అబద్ధం. వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో విద్యుత్ సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, విద్యుత్ టారీఫ్ పెంపు ద్వారా విద్యుత్ వినియోగ దారులపై 32 వేల 166 కోట్ల రూపాయల అదనపు భారం మోపగా కూటమి ..మిగతా

# ఆదర్శ స్వచ్ఛ గ్రామంగా పుదిపట్ల

### జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రణాళికలు



చౌడేపల్లి, జూలై 16, ప్రభాతవార్త: మండలంలోని పుదిపట్ల గ్రామాన్ని పారిశుధ్యంలో జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని చౌడేపల్లి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.ఏ. గఫూర్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పుదిపట్ల 'చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని' ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. తొలుత గ్రామంలో ఉదయం వేళ క్లాప్ మిత్రులు నిర్వహిస్తున్న డోర్ టూ డోర్ చెత్త సేకరణ ప్రక్రియను డిప్యూటీ ఎంపీడీవో స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం సంపద కేంద్రానికి చేరుకుని, అక్కడ ఉన్న నాడాప్ తొట్టెలు, వర్మీ కంపోస్ట్ తొట్టెలను క్షుణ్ణంగా పరిశీలించారు. చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకుని, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఇల్లూ స్వచ్ఛ భారత్‌లో భాగస్వామి కావాలి. ప్రజలు తమ ఇళ్ల వద్దే తడి చెత్తను, పొడి చెత్తను విడివిడిగా వేరు చేసి స్వచ్ఛ రథాలకు అందించేలా క్లాప్ మిత్రులు నిరంతరం అవగాహన కల్పించాలి. పుదిపట్ల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసి మండలంలోనే కాకుండా, జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపడమే మన లక్ష్యం అని ఎస్.ఏ. గఫూర్ అన్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారి మహేష్ క్లాప్ మిత్రులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు చేతుల మీదుగా డాక్టర్ గురుప్రసాద్‌కు ప్రశంసాపత్రం



మదనపల్లెక్రైం, జూలై 16 ప్రభాతవార్త. మదనపల్లె శ్రీ జ్ఞానాంబికా విద్యాసంస్థల కరస్పాండెంట్, ఎస్వీయూ పూర్వ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్‌కు అరుదైన గౌరవం దక్కింది. బుధవారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గురుప్రసాద్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన శిల్పా కల్చరల్ వెల్ఫేర్ ట్రస్ట్, మహాత్మా గాంధీ ఫౌండేషన్ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా రంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గాను ఈ పురస్కారాన్ని అందజేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు గురుప్రసాద్ అందించిన సేవలను అభినందిస్తూ ఈ ప్రశంసాపత్రాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు గురుప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకోవడం నా జీవితంలో మరువలేని అనుభూతన్నారు. ఇది నా బాధ్యతను మరింత పెంచిందన్నారు.

# స్మార్ట్ కిచెన్ తో మధ్యాహ్న భోజన పథకానికి నూతన దిశ..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, జూలై 16, ప్రభాతవార్త: జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వినూత్నంగా అమ లు చేస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రానికే స్ఫూర్తిగా నిలవడం జిల్లాకే గర్వకార ణం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సభాభవనంలో.. స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, పురోగతి, వివిధ దశల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత కమిటీ సభ్యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తే ఎంతటి బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వహించగలరనే నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించిందని తెలిపారు.

# ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం

### ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సూచనలతో పీలేరు అభివృద్ధి: పంచాయతీ కార్యదర్శి రవీంద్రారెడ్డి



పీలేరు, జూలై 16, ప్రభాతవార్త: పీలేరు పట్టణానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి రవీంద్రారెడ్డిని యూనిట్ ఇంచార్జ్‌లు కార్యాలయంలో ఘనంగా సన్మానించి సమస్యలపై చర్చించారు. పట్టణంలో కాలువల పూడికలు తొలగింపు, సానిటేషన్, డ్రైనేజీ పనులు, వీధిలైట్లు, త్రాగునీటి సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని వారు కోరారు. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తూ, పీలేరు అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని నూతన కార్యదర్శి రవీంద్రారెడ్డి హామీ ఇచ్చారు. మాజీ జెడ్పిటిసి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి భాష, మాజీ మండల అధ్యక్షులు ఎన్ అమర్నాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి!!కంచి సూరి, శ్రీ అంకాలమ్మ ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి, పోలిశెట్టి సురేంద్ర సాపల సూరి, ఇస్మాయిల్, వెంకట్ రెడ్డి, మహమ్మద్ పీర్, సుబ్బయ్య, నల్లారి రియాజ్, కేజీఎన్ రెడ్డి భాష, అబ్బవరం సురేష్, రెడ్డి ముని, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం ఉచిత ఓపీ

### మాధవి హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య సేవలు



పీలేరు, జూలై 16 ప్రభాతవార్త : పట్టణంలోని మల్లెలవారి వీధిలో ఉన్న మాధవి హాస్పిటల్‌లో ప్రతి శుక్ర వారం ఉచిత ఓపీతో పాటు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ  మ్రకాంతరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటు ఖర్చుతో అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇకపై ప్రతి శుక్రవారం ఆసుపత్రిలో ఓపీ వైద్య సంప్రదింపులు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు, చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బందితో ఆసుపత్రిలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు లక్ష్మీ  మ్రకాంతరెడ్డి తెలిపారు. పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే ఉచిత ఓపీ సేవలు, ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### వైభవంగా నల్లగంగమ్మ అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజలు



కలికిరి, జులై 16, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ నల్లగంగమ్మ అమ్మవారికి ప్రతినిత్యం అభిషేకాలు, విశేష పూజలు జరుగుతున్నాయి. పాత హరిజనవాడలో ప్రజల సహకారంతో శ్రీ నల్లగంగమ్మ అమ్మవారికి నూతన ఆలయం నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్టను చేయడం జరిగింది. ఇందులో భాగంగా 41 రోజులు అమ్మవారికి అభిషేకాలు పూజలు జరగాల్సి ఉండగా గత 10 రోజులుగా అభిషేకాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అభిషేకాల కార్యక్రమాల సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో అలంకరించడం జరిగింది. దీంతో అధిక సంఖ్యలో గ్రామస్థులు, ప్రజలు, మహిళలు అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు.

# పోరుమామిళ్ల పెద్ద చెరువు అడుగంటింది

### దిక్కుతోచని స్థితిలో ఆయకట్టు రైతులు
### తెలుగుగంగ బ్రహ్మసాగర్ నుంచి వెంటనే నీరు విడుదల చేయాలి
### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మిమ్మ నారాయణ రెడ్డి



బద్వేలు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త: రాయలసీమలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చెరువుల్లో ఒకటైన కడప జిల్లా పోరుమామిళ్ల పెద్ద చెరువు పూర్తిగా అడుగంటిపోవడం వేలాది మంది రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులతో పాటు చేపల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా చెరువులోని నీరంతా వృథాగా పోవడంతో సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టు ప్రమాదంలో పడిందన్నారు. ఈ చెరువుపై ఆధారపడి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి నార్లు పోసుకున్న రైతులు ఇప్పుడు పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.

**చేపల కాంట్రాక్టర్ నిర్లక్షయ్యంతో రైతులకు తీవ్ర నష్టం**

రైతుల ఆరోపణల ప్రకారం, చెరువులో చేపల పెంపకం చేపట్టిన కాంట్రాక్టర్ తన చేపల వేట కోసం చెరువులోని నీటిని బయటకు వదిలేయడంతో సాగునీరు పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దీనిపై అధికారులు నిరక్ష  య్లంగా వ్యవహరించడంతో ఒక కాంట్రాక్టర్ లాభపడగా వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

**సాగు సీజన్ ప్రారంభంలోనే సంక్షోభం**

మే నెల నుంచే రైతులు నార్లు పోసుకుని సాగుకు సిద్ధమయ్యారని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాట్లు పూర్తయ్యాయని, మరికొన్ని ప్రాంతాల్లో నారు ముదిరి నాటుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చెరువులో పెద్ద తూము వద్ద మాత్రమే కొద్దిపాటి నీరు మిగిలి ఉందని, అది కూడా మరో 20 రోజుల వరకు మాత్రమే సరిపోతుందని చెప్పారు. మిగిలిన తూముల పరిధిలోని రైతులకు వారం నుంచి పది రోజులకు మించి నీరు అందే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

**తాగునీటికీ తీవ్ర ఇబ్బందులు**

చెరువు పూర్తిగా ఎండిపోవడంతో భూగర్భ జలాలు కూడా గణనీయంగా పడిపోయాయని తెలిపారు. సాగునీరు లేకపోవడమే కాకుండా గ్రామాల్లోని బోర్లలో తాగునీరు కూడా అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. పోరుమామిళ్లతో పాటు కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లోని చెరువులు కూడా నీరు లేక వెలవెలబోతున్నాయని పేర్కొన్నారు.

**తెలుగుగంగ నీటి విడుదలే పరిష్కారం**

ప్రభుత్వం వెంటనే స్పందించి తెలుగుగంగ బ్రహ్మసాగర్ జలాశయం నుంచి నీటిని విడుదల చేయాలని చాపాటి లక్ష్మి  మ్మ నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. దీనివల్ల సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమ స్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని అన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఆ పనులు పూర్తయితే వరికుంట్ల, ఇటుగుళ్లపాడు, గంగన పల్లి, బాలాయపల్లి, తెల్లపాడు, తడుకు తదితర వెనుకబడిన గ్రామాలకు కూడా సాగునీరు అందుతుందని తెలిపారు.

# బాల్యవివాహాలు అనర్థాలు అంశంపై అవగాహన

### సి.కొండయ్య డిప్యూటీ హెచ్ఇఓ



పీలేరు, జూలై 16, ప్రభాతవార్త: అమ్మాయికి 18 సంవత్సరాలు రాకుండా చేసే వివాహం చట్టరీత్యా నేరమని, అందుకు శిక్షార్హులని పిహెచ్ సి తలుపుల డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా తలుపుల వైద్యాధికారుల ఆదేశాల మేరకు మేళ్లచెరువులో "బాల్య వివాహాలు అనర్థాలు" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ జీవితంలో అతి ముఖ్యమైన సంతోషకరమైనది వివాహమని, కౌమార దశలో మొదలయ్యే మార్పులు స్త్రీలలో 18 సంవత్సరాల వయస్సుకు పరస్పర దశకు చేరుతాయని, ఈ కారణంగానే వివాహానికి సరైన వయస్సు స్త్రీలకు 18 సంవత్సరాలు అబ్బాయి 21 సంవత్సరాలుగా నిర్ణయించారని, ముఖ్యంగా ఆడపిల్ల విషయంలో ఇది ఎంతో అవసరం అని, బాల్యవివాహాల వల్ల చిన్న వయసులోనే గర్భవతి కావడం, రక్తహీనత, గర్భ స్రావాలు, గుర్రపు వాతం, నెలలు నిండకనే కాన్పు, తక్కువ బరువు బిడ్డలు పుట్టడం, కాన్పుకు తట్టుకునే శక్తి లేకపోవడం, బిడ్డను పెంచే నైపుణ్యం తల్లికి లేకపోవడం, చివరికి మాత శిశు మరణాలు సంభవిస్తాయని, ఇది సమాజానికి క్షేమదాయకం కాదని, చదువు మధ్యలో ఆగి, ఉపాధి లేక, కుటుంబం బాధ్యతలు మీదపడి, ఎదుర్కొనే సామర్థం లేక, భర్తతో అవగాహన లోపం, తగవులు, చివరికి విడాకులు లాంటి పరిస్థితికి దారి తీయవచ్చునని డిప్యూటీ హెచ్ఈఓ కొండయ్య బాలికలకు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నాగవేణి సచివాలయ సిబ్బంది లక్ష్మీ  మ్రపసన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్, రజియా మహిళ పోలీస్, అంగన్వాడీ ఆశా కార్యకర్తలు యుక్తవయస్సు బాలికలు పాల్గొన్నారు.

# కొత్త ప్రాజెక్టు..!

మొదటి పేజీ తరువాయి



అన్నమయ్య ప్రాజెక్టు వద్ద నిపుణుల కమిటీ సభ్యుడు రాజు

మధ్య మొత్తం గేట్లు ఏర్పాటు చేస్తే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తవుతుంది. ఎత్తడం కటాల్సిన అవసరం ఉండదు. దీనివల్ల ఎంత వరద వచ్చినా ఇబ్బంది ఉండదు. గత డిజైన్ ప్రకారం 787 కోట్లతో టెండర్లు పిలిచారు. తాజాగా ప్రాజెక్టు నిర్మాణానికి స్థలం పరిశీలించిన చోట ఇంత వ్యయం కాదని నిపుణుల కమిటీ భావిస్తోంది. కొత్త ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మించేందుకు త్వరలోనే బోర్ల సహాయంతో ఇసుక లోతు పరిశీలించి పనులు చేపడతారని సమాచారం. నిపుణుల కమిటీ సభ్యుడురాజు తో పాటు అన్నమయ్య ప్రాజెక్టు ఈ ఈ నారాయణరెడ్డి, డిఇ బాలసుబ్రమణ్యం, ఏఈలు హేమంత్ ,దస్తగిరి ఉన్నారు. ప్రాజెక్టుల వరద నిర్వహణపై కేంద్ర జల సంఘం సమీక్ష అన్నమయ్య ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఆరా ప్రాజెక్టుల వరద నిర్వహణపై ఋతుపవనాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కేంద్ర జల సంఘం చైర్మన్ ఎం.ఎస్. శరవణకుమార్ ఆదేశించారు. బుధవారం వర్చువల్ పద్ధతిలో జల వనరుల శాఖ అధికారులతో ఆయన పెన్నా బేసిన్ లోని ప్రాజెక్టుల ముఖ్య అధికారులతో ఈ ఏడాది మొదటిసారి మాట్లాడారు. జిల్లాలోని గండికోట, మైలవరం, అన్నమయ్య ప్రాజెక్టుల గురించి అడిగారు. ప్రాజెక్టుల వరద నిర్వహణ, నియంత్రణ, ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో, డేంజర్ లెవెల్ ,వార్నింగ్ లెవెల్, తదితర అంశాలపై చర్చించారు. మూడు ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించారు. అన్నమయ్య ప్రాజెక్టు తాజా పరిస్థితి ఏమిటి అని అడిగారు. ప్రాజెక్ట్ అధికారులు ప్రస్తుత పరిస్థితిని ఇటీవలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను వివరించారు. ప్రాజెక్ట్ నీటి విడుదల సామర్థం ఇటీవలే ఖరారు అయిందని తెలియజేశారు. పెన్నా దేశంలో ప్రాజెక్టుల్లో గత ఏడాది ఇదే సమయానికి పరిస్థితిని ప్రస్తావించారు. తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని పలువురు ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పంపిణికి 225 మెట్రిక్ టన్నుల యూరియా



వాల్మీకిపురం, జూలై 16 ప్రభాతవార్త: మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని రైతులకు 225 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని గుర్తించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని వ్యవసాయాధికారి మురళీమోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తదనుగుణంగా ఇప్పటికే 100 టన్నుల యూరియా మండలంలోని రైతు సేవాకేంద్రాలకు వచ్చిందన్నారు. మండలంలోని 10 రైతు సేవాకేంద్రాలు ఉండగా ప్రస్తుతం 100 టన్నులు ఐదు సేవాకేంద్రాలలో సిద్ధంగా ఉంచామని, రాబోవు రెండు రోజుల్లో మరో 125 టన్నుల యూరియా స్టాకు రానుందన్నారు. ఈ విషయాన్ని మండలంలోని ఖరీఫ్ రైతులు దృష్టిలో పెట్టుకుని సమీపంలోని ఆర్ఎస్కేల ద్వారా బయోమెట్రిక్ విధానంలో ఆధార్ కార్డు , పాసుపుస్తకం ద్వారా యూరియా పొందాలని రైతులకు సూచించారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ముగ్గురు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు.

రామాపురం జూలై 16 ప్రభాతవార్త: మండలంలోని హసనాపురం నిలకంట్రావుపేట కల్పనాయిని చెరువు గ్రామంలో పనిచేస్తున్న వివిజి రామ్ జి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు గురువారం అన్నమయ్య జిల్లా పిడి వెంకటరత్నం షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఏపీవో పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలకు పనులు కల్పించిన ప్రదేశాలలో పనులు పెట్టకుండా ఇతర ప్రదేశాల్లో పనులు పెట్టారనీ ఈ విషయంపైనే ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. హసనాపురంలో కల్పనాయాని చెరువు నీలకాంట రావుపేట గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఎవరైనా గాని ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు కల్పించిన ప్రదేశాల్లోనే కూలీలకు పనులు కల్పించాలని ఇతర ప్రాంతాలలో పనులు కల్పిస్తే వారిపై చర్య తీసుకుంటామని ఆయన అన్నారు.

### వాన నీటిని ఒడిసి పడదాం - భూదేవి దాహం తీర్చుదాం

#### డ్రామా పిడి వెంకటరత్నం



చౌడేపల్లి, జూలై 16, ప్రభాతవార్త : కురిసిన ప్రతి వాన బొట్టును భూమిలోకి పంపి, రేపటి తరాలకు జలనిధిని అందిద్దామని అన్నమయ్య జిల్లా డ్రామా పీడీ వెంకటరత్నం అన్నారు గురువారం స్థానిక మండల పరిపాలన కార్యాలయ సముదాయంలోని ఐకెపి భవనం వద్ద సదుం సోమల చౌడేపల్లి పుంగనూరు మండలాలలో జరిగిన వాటర్ షెడ్ పనుల కు సంబంధించిన సామాజిక బహిరంగ సభను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ "పరుగెత్తే నీటిని నడిపిద్దాం... నడిచే నీటిని నిలుపుదాం... నిలిచిన నీటిని నేలలోకి ఇంకింపజేద్దాం అనేది వాటర్ షెడ్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు ప్రధానమంత్రి సంచాయ యువజన పథకం ద్వారా రెండవ సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు చిన్న నీటి కుంటలు ఊట కుంటలు రాతి పెట్టడాలు వంటివి నిర్వహించి భూగర్భ జలాలను ఇంకింప చేయడమే లక్ష  య్యంగా పనిచేయాలన్నారు చౌడేపల్లిలో 3 పుంగనూరులో 8 సదుం లో 3 సోమలలో 6 వాటర్ షెడ్ పనులను చేపట్టినట్లు వివరించారు ఆయా పనులను దాదాపు రూ 5 లక్షల రికవరీ రూ 2 లక్షల జరిమానా విధించడం జరిగిందన్నారు జూన్ 16 నుంచి 14 రోజులపాటు ఆయా మండలాల్లో సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు ఇందులో భాగంగా చౌడేపల్లి లో 108 పనులకు గాను రూ 256.02 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ భూగర్భ జలాలను ఇంకింపజేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిడి లక్ష్మీనరసయ్య పిఓలు ధనుంజయ వర్మ శోభారాణి ఎస్ఆర్పి అచ్యుతరావు తిరుపతిరావు పుంగనూరు చౌడేపల్లి సోమల సదుం మండలాలకు చెందిన ఆడిట్ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఇచ్చిన అర్జీపై సీఎం స్పందించాలి

### బుద్ధునికొండపై నిషేధాజ్ఞలు తొలగించాలి
### భారతీయ అంబేడ్కర్ సేన విజ్ఞప్తి

మదనపల్లి, జూలై 16, ప్రభాతవార్త: మదనపల్లె గ్రామీణ మండలం, అంకిశెట్టిపల్లి సమీపంలోని బుద్ధునికొండపై అక్రమంగా అమలు చేస్తున్న, సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ నిషేధాజ్ఞలు తొలగించి బుద్ధునికొండపై పూజలకు, అనుమతించాలని కోరుతూ, మార్చి తొమ్మిదో తారీఖున అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ నందు ముఖ్యమంత్రికి నేరుగా వినతిపత్రం సమర్పించామని, శనివారం మదనపల్లె పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికైనా మా విన్నపంపై సానుకూలంగా స్పందించి, బుద్ధునికొండపై నిషేధాజ్ఞలు తొలగించి, ఏడాదికి పైగా ఇనుప కంచెలో బందీగా ఉన్న భగవాన్ బుద్ధునికి విముక్తి కలిగించడంతో పాటు బుద్ధునికొండపై పూజలకు, రాకపోకలకు అనుమతి ఇవ్వాలని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) జాతీయ కన్వీనర్ ఉపాసక పీటీయం శివప్రసాద్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అంకిశెట్టిపల్లి గ్రామ సర్వేనెంబర్ 15లోని నల్లగుట్టపై, గత 22 సంవత్సరాలుగా బుద్ధవిహార నిర్వహిస్తుండటంతో, నల్లగుట్ట బుద్ధునికొండగా ప్రాచుర్యంలోకి వచ్చిందని తెలిపారు. గత ఏడాది జులై 2న బుద్ధునికొండ విహారలో దక్షిణం వైపున ధ్యాన ముద్రలో ఉన్న భగవాన్ బుద్ధుని విగ్రహానికి తల మొండెం వేరుచేసి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయగా, అదే రోజు మదనపల్లె తాలూకా సీఐ కళా వెంకటరమణకు పిర్యాదు చేశామని, అయితే సీఐ నిందితులతో లాలూచీపడి, అప్పటి జిల్లా ఎస్పీకి తప్పుడు సమాచారం అందించి కేసును వివాదాస్పదం చేశారని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బౌద్ధుల ఆధ్యాత్మిక క్రతువుల కోసం అందుబాటులో ఉన్న ఏకైక బుద్ధవిహార బుద్ధునికొండ మాత్రమేనని, ఇక్కడ ఆధ్యాత్మిక బౌద్ధ కార్యక్రమాలతో తోపాటు బౌద్ధ పండుగలు, వివాహాలు, పిల్లలకు కేశ ఖండన, నామకరణం, కరాటే జూడో కుంగ్ ఫూ మరియు మెడిటేషన్ క్లాసెస్ వంటివి నిర్వహిస్తామని, ఇక్కడ గొప్ప బౌద్ధ క్షేత్రం, ఇంటర్నేషనల్ మెడిటేషన్ సెంటర్ వంటివి నిర్మించి, ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతోనే, బౌద్ధ విశ్వాసులైన తాము ఈ మహా క్రతువుకు శ్రీకారం చుట్టడం జరిగిందని, కావున బుద్ధునికొండ పరిరక్షణకు, అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకరించాలని శివప్రసాద్ కోరారు.

### పీలేరు రైల్వే లైన్ పడమర ప్రాంత ప్రజలకు కొత్త రోడ్డు కావాలి

#### ఎన్‌హెచ్ 71 సర్వీసు రోడ్డు నుండి ఎర్రంరెడ్డిగుట్టకు కొత్త రోడ్డు ఏర్పాటు చేయాలి: బిజెపి నేత చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి



పీలేరు, జూలై 16 ప్రభాతవార్త: పీలేరు పట్టణంలో రైల్వే లైన్ పడమర వైపు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తిరుపతి, చిత్తూరు, కడప వెళ్లడానికి ప్రస్తుతం రైల్వే అండర్ పాస్ పైనే ఆధారపడాల్సి వస్తోందని బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ అడ్వకేట్ బి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో సదుం మార్గం నుండి పింఛానది గుండా చిత్తూరు రోడ్డుకు కొత్త రోడ్డు ఏర్పాటు చేసినట్లే, ఎన్‌హెచ్ 71 సర్వీసు రోడ్డు నుండి బూరగమాను రోడ్డు ద్వారా ఎర్రంరెడ్డిగుట్ట వరకు ఉన్న మట్టి రోడ్డును వెడల్పు చేసి, అయ్యప్ప నాయని చెరువు సుందరీకరణలో భాగంగా వస్తున్న చెరువు కట్ట రోడ్డుకు అనుసంధానిస్తే పాత పట్టణ ప్రజలకు కడప రోడ్డుకు చేరుకోవడం సులభమవుతుందని ఆయన అన్నారు. ఈ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. కావున ఈ అంశంపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో వెంటనే పనులు పూర్తి చేయించాలని పీలేరు ప్రజలు కోరుతున్నారని చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# వాయించుకోవడం హాస్యాస్పదం

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 21,273 కోట్ల రూపాయల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల మీద మోపడం గర్హ నీ యమని తులసి రెడ్డి అన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో 21,273 కోట్ల రూపాయలు భారం వేసి, వసూలు చేసి, అందులో నుండి 940 కోట్ల రూపాయలు తగ్గించి, ట్రూ డౌన్ అని ముద్దు పేరు పెట్టి అదేదో ఘనకార్యం చేసినట్లు విద్యుత్ శాఖ మంత్రి, టిడిపి నాయకులు చెప్పుకోవడం విడ్డూరమని తులసి రెడ్డి అన్నారు.

### డెంగ్యూ నియంత్రణకు మూడు పద్ధతులు పాటిద్దాం



మదనపల్లెక్రైం, జూలై 16 ప్రభాతవార్త. డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ చెక్, క్లీన్, క్లోజ్ అనే మూడు పద్ధతులను పాటించాలని జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీలు పిలుపునిచ్చారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా గురువారం మదనపల్లిలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిల్వ నీటిలో దోమల లార్వాలను గుర్తించి (చెక్), వాటిని తొలగించి (క్లీన్), నీటి పాత్రలపై మూతలు పెట్టాలని (క్లోజ్) సూచించారు. ప్రతి శుక్రవారం ఖీడ్రై డేఖీ పాటించాలని, గర్భవతులు, చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అవగాహన ప్లకార్డులు ప్రదర్శించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఖలీలుల్లా ఖాన్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా సైన్స్ ఆఫీసర్‌గా శ్రీధర్ కుమార్ నియామకం



మదనపల్లెక్రైం, జూలై 16 ప్రభాతవార్త. అన్నమయ్య జిల్లా నూతన సైన్స్ ఆఫీసర్‌గా జీ. శ్రీధర్ కుమార్ నియమితులయ్యారు. పెద్దమండ్యం మండలం, గుర్రంవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయనను సైన్స్ ఆఫీసర్‌గా ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సైన్స్ రంగ అభివృద్ధికి, విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించడానికి తన వంతుగా ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన డీఈఓ సుబ్రహ్మణ్యంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీధర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుంగనూరు ఎస్‌టిఓగా రాంబాబు



చౌడేపల్లి జూలై 16 ప్రభాతవార్త పుంగనూరు సబ్ ట్రెజరీ అధికారిగా వసంత రాంబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మదనపల్లి సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాంబాబు పదోన్నతి పై పుంగనూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ట్రెజరీ సేవలు సత్వరమే అందేలా కృషి చేస్తానని చెప్పారు. ఎస్టిఒగా పదోన్నతి పొందిన రాంబాబును అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ డిటి ఎ ఓ లోకేష్ బాబు, ఎస్‌టిఓలు నరేష్ కుమార్ నాయక్, పద్మనాభం సీనియర్ అకౌంటెంట్‌లు సైఫుల్లా, రెడ్డిశేఖర్, శరత్‌లు అభినందించారు.

# కంపు కొడుతున్న కురబలకోట



కురబలకోట జూలై 16 ప్రభాతవార్త మండల కేంద్రమైన కురబలకోటలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ఇంజనీరింగ్ అధికారుల బాధ్యతా రాహిత్యం వల్ల మురికి కాలువలు ఎగుడుదిగుడు ఉన్నాయి. కాలువలు దెబ్బతిన్నాయి. మురుగునీరు ప్రధాన కాలువల నుంచి దిగువకు వస్తున్న గ్రామ చివరకు వెళ్లే సరైన మార్గము లేక ఆవాసాల మధ్య నిలిచిపోతుంది. దీంతో కాలువలో మురుగు నిలిచిపోతుంది. ఈగలు దోమలు వృద్ధి చెంది దుర్వాసన వెలువడుతుంది. కురబలకోటలోని అప్పుగారి వీధి, ముస్లిం వీధి, బ్రాహ్మణ వీధి, తోట వీధి గుండా మురికి కాలువలు ద్వారా ప్రవహించే మురిగినీరు ప్రాథమిక పాఠశాల ముందర కాలువలు వెళ్లే మార్గం లేక నిలిచిపోయింది. తోటవీధు కాలువలో కూడా మురుగు నిలిచిపోయింది. దుర్వాసన వెలువడుతుంది. ఇక్కడ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. గ్రామ పారిశుద్ధ కార్మికులు పూడికతీస్తున్న మురుగు ప్రవహించి మార్గం లేదు. తూ తూ మంత్రంగా బ్లీచింగ్. ఫినాయిల్ చల్లుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు దెబ్బతిన్న మురికి కాలువలను పునర్ నిర్మించి, మురుగునీరు ప్రవహించేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### ముఖ్యమంత్రి మదనపల్లె పర్యటనను విజయవంతం చేయండి

#### టీడీపీ యువ నాయకులు కొణిదల లోకేష్



మదనపల్లెక్రైం, జూలై 16 ప్రభాతవార్త. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మదనపల్లి పర్యటనను విజయవంతం చేయాలని మదనపల్లి టీడీపీ యువ నాయకులు కొణిదెల లోకేష్ పిలుపునిచ్చారు. మదనపల్లిలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని లోకేష్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనతో అన్నమయ్య జిల్లా మదనపల్లె అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులుగా తులసి వెంకట శివనారాయణ నియామకం



బద్వేల్ అర్బన్, జూలై 16 , ప్రభాతవార్త: కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) గౌరవ సలహాదారులుగా బద్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, శివ టెక్స్‌టైల్స్ అధినేత తులసి వెంకట శివనారాయణ (శివకుమార్) నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు. శివకుమార్ సమాజానికి అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకత్వం ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకం పట్ల జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణతో పాటు: సెక్రటరీ: సి.వి. నాగేశ్వరరావు, ట్రెజరర్: పబ్బుతి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు: పి.వి.ఎన్. ప్రసాద్, కె.వి. సుబ్బారావువర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్: ఎలిశెట్టి ప్రసాద్ మరియు పలువురు కమిటీ సభ్యులు శివకుమార్ సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు. తులసి వెంకట శివనారాయణ కి జిల్లా గౌరవ సలహాదారుల పదవి దక్కడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు వివిధ శాఖల అధికారులు వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగా కలిసి ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకం పట్ల జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు, వైశ్య ప్రముఖులు ఆనందం వ్యక్తం చేశారు.

### గుంటిగంగమ్మ ఆలయ హుండి లెక్కింపు

వాల్మీకిపురం, జూలై 16 ప్రభాతవార్త : దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని మండలంలోని చింతపర్తి గుంటిగంగమ్మ ఆలయ హుండిని గురువారం ఎండోమెంట్ అధికారిణ (ఈవో) మంజుల ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ హుండి లెక్కింపు ద్వారా మూడు నెలలకు సంబంధించి రూ.74,694 ఆదాయం లభించినట్లు తెలిపారు


**పేరు మార్పు**

బాలమ్మ గారి రమేష్ బాబు తండ్రి బాలమ్మ గారి ప్రణవి శ్రీ, ఇంటి నెం: 1/105 యసి కాలనీ, పి.కొత్తపల్లి, సిద్దవటం (మం) వైఎస్ఆర్ కడప (జిల్లా) ఏపీ., బర్త్ సర్టిఫికెట్‌లో బాలమ్మ గారి ప్రణవి శ్రీ అని ఉన్నది పొరపాటున పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్లు పేరు బాలమ్మ గారి మనస్వీగా ఉన్నది కావున నేటి నుండి బాలమ్మ గారి ప్రణవిశ్రీ గా పిలవ బడును గమనించగలరు .

## కాజ్వే కు ఇరువైపుల ఐరన్ సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు

సిద్ధవటం జులై 16 ప్రభాతవార్త



మండలంలోని భాకరాపేట బెటాలియన్‌కు మధ్యలో పెద్దవంకపై కాజ్వే కు ఇరువైపుల ఐరన్ సేఫ్టీ గ్రిల్స్‌ను ఏర్పాటు చేసినట్లు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన సుబ్బరాయుడు తెలిపారు. భాకరాపేట సమీపంలో పెద్దవంక బ్రిడ్జిపై నూతనంగా నిర్మించిన ఐరన్ సేఫ్టీ గ్రిల్స్ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, రోడ్ల విస్తరణ వంటి పనులు కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఐదేళ్లలో పాలకులు ప్రజా సమస్యలు పట్టించుకోక ఎన్నో ప్రమాదాలు జరిగాయన్నారు. ఇటీవలే ప్రజలు బ్రిడ్జి సమస్య తమ దృష్టికి తీసుకురాగ రాష్ట్ర నాయకుల సూచన మేరకు జిల్లా నాయకులు ఆదేశాలతో జనతా వారిది ద్వారా బ్రిడ్జి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. కలెక్టర్ స్పందించి ఆర్ అండ్ బి అధికారులకు సమస్యను పరిష్కారం చేయాలని ఆదేశించడంతో బ్రిడ్జి ఇరువైపులా సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత కాకర్ల భాస్కర్ రెడ్డి, కోన ఖాసిం తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం



వేంపల్లె జూలై 16 ప్రభాతవార్త

స్థానిక గరుగువీధి పరిధిలో తాగునీటి సమస్యపై తక్షణమే పరిష్కరించినట్లు ఎంపిటిసి సభ్యుడు పద్మా రాజ్ కుమార్ అన్నారు. గురువారం ఆ ప్రాంత పరిధిలోని ఆంధ్ర బ్యాంక్ వద్ద తాగునీరు సరఫరా చేసే బోరు కాలిపోయింది. ఈ విషయాన్ని ఎంపిటిసి సభ్యుడు రాజ్ కుమార్, ఇంచార్జ్ ఇట రమణయ్య దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తాగునీటి బోరును మరమ్మతు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఆ ప్రాంత ప్రజలు ఎంపిటిసి చొరవ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివి రత్నం, పంచాయతీ సిబ్బంది, రవి, జీలాన్,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని వేడుకున్న బాధితులు

కడప కార్పొరేషన్ జూలై 16 ప్రభాతవార్త:



నివసిస్తున్న ఇల్లు శిథిలావస్థకు చేరడంతో కొత్త ఇంటి నిర్మాణం కోసం కార్పొరేషన్ నుంచి ప్లాన్ అనుమతి తీసుకున్నప్పటికీ, నిర్మాణాన్ని అధికారులు నిలిపివేశారని కడప ప్రకాష్‌నగర్ కు చెందిన బి.స్వామాట్ నాయక్ ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రిజిస్ట్రార్, కడప తహసిల్దార్ లకు వినతి పత్రం అందించినట్లు చెప్పారు. గురువారం కడపలో తల్లిదండ్రులు చంద్రమోహన్ నాయక్, కాంతమ్మలతో కలిసి స్వామాట్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ గత 45 ఏళ్లుగా కడప ప్రకాష్‌నగర్‌లో సొంత ఇంటిలో నివాసం ఉంటున్నామని, 1990 నుంచి మున్సిపల్ ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు, నీటి పన్నులు చెల్లిస్తున్నామన్నారు. 2023లో తమ పేరిట స్థలాన్ని రిజిస్ట్రేషన్ చూపించుకున్నట్లు చెప్పారు. మా స్థలంపై మరో వ్యక్తి హక్కు పత్రాలు సమర్పించారని అడిషనల్ కమిషనర్ కార్యాలయానికి పిలిచారని తెలిపారు. వారు సమర్పించిన పత్రాలలోని నకిలీ డిఫామ్ అని, అందులో 40 తప్పుగా ఉన్న పదాలను గుర్తించి ఎస్పీకి, జిల్లా రిజిస్టర్ కి, తాసిల్దార్‌కి కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

బద్వేలు, జూలై 16, ప్రభాతవార్త



జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను బుధవారం జమ్మలమడుగులో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు మరియు జిల్లా అధ్యక్షుడు రామకృష్ణమరాజు లతో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానుగుంట కలిసి ఉపాధ్యాయ సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కారం చేయాలని ప్రాతినిత్యం చేయడం జరిగిందని తెలిపారు.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణలో భాగంగా ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టు వరకే టెట్ సిలబస్ ను పరిమితం చేయాలని, అందరికీ సమానంగా 35% ఉత్తీర్ణత అర్హతా మార్కులు నిర్ధారించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేసి 12 వ పి ఆర్ సి అమలు చేయాలని కోరారు. 2025లో బదిలీ అయ్యి బదిలీ గాని ఉపాధ్యాయుల స్థానంలో అక్కడేమిక్ ఇన్స్పెక్టర్లను నియమించి వారిని వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఐ ఈ ఆర్ పి ఉపాధ్యాయులకు సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మినిమం టైం స్కేల్ అమలుపరిచి వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంట్రాక్ట్ మహిళా గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డికి వినతిపత్రం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ మహిళా ఉపాధ్యాయులు తమ ఉద్యోగ, సేవా భద్రత మరియు సంక్షేమానికి సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు తమ ఎదుర్కొంటున్న సమస్యలను, సేవా పరిస్థితులను మరియు ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి సమస్యలను పూర్తిగా అధ్యయనం చేసి, సంబంధిత ప్రభుత్వ అధికారులు మరియు ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన పరిష్కారం కోసం సంఘం తరపున అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర కోశాధికారి బోగా గంగాధర్, ఉపాధ్యాయ నాయకులు కురుకూటి సుధాకర్, రిజ్వాన్ అలీ, అలాగే తాండూరు గురుకుల పాఠశాలకు చెందిన కాంట్రాక్ట్ మహిళా ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘటిత కృషి అవసరమని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.



## నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

సుండుపల్లె, జూలై 16,ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న డి లిమిటేషన్ ప్రక్రియలో భాగంగా సుండుపల్లి, వీరబల్లి, కేవీ పల్లి,(ఎర్రవారిపల్లికలకడ) మండలాలతో కలుపుకుని శాసనసభ నియోజకవర్గ కేంద్రగా సుండుపల్లి ని నూతనంగా ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన జనసేన నేత రామా శ్రీనివాస్. ఈ సందర్భంగా రామా శ్రీనివాస్ మాట్లాడుతూ సుండుపల్లి మండలానికి సమీపంలో ఉన్నటువంటి ఈ మండలాలు అన్నిటికీ సౌలభ్యంగా అభివృద్ధికి అనుగుణంగా ఉంటాదని అదేవిధంగా సుండుపల్లి మండలంలో జనాభా అత్యధిక శాతం ఉన్నందువలన సుండుపల్లి ఊరు పరిసర ప్రాంతాలు విశాలంగా అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలకు అన్ని రకాల కుల మత ప్రాంత వర్గాలకు అతీతంగా అనుకూలంగా ఉన్నదని కూటమి ప్రభుత్వ పెద్దలు ఈ ప్రతిపాదనను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి పెద్దలకు ప్రకటన ద్వారా విన్నవించుకున్నారు.

## పంచాయతీ ప్రజల అభిప్రాయం మేరకే విలీనం చేయాలి

ప్రొద్దుటూరు జూలై 16 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామపంచాయతీ పరిధిని ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో విలీనం చేయాలన్న నిర్ణయం ప్రజల అభిప్రాయం మేరకే జరగాలని గ్రామపంచాయతీ నాయకులు రామాంజనేయరెడ్డి మాజీ సర్పంచ్ అల్లా బకాష్ లు విజ్ఞప్తి చేశారు. గురువారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం చేరవేయకుండా గ్రామపంచాయతీ పరిధిని ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు గ్రామసభ నిర్వహించడం సరికాదన్నారు. గ్రామసభ నిర్వహించే ముందు అన్ని రకాలుగా ప్రజలకు సమాచారం అందించి వారి అభిప్రాయాల మేరకే విలీన ప్రక్రియను కొనసాగించాలన్నారు. అలాంటి గ్రామ సభలో ప్రజలకు గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేస్తే జరిగే లాభాలు నష్టాలను ప్రజలకు వివరించి వారిని ఒప్పించి వారి అభిప్రాయం మేరకే విలీనం చేయాలి కానీ ఇలా కొంతమందితోనే గ్రామసభ నిర్వహించడం అధికారులకు తగదన్నారు. గురువారం జరిగిన గ్రామసభలో బలవంతంగా సంతకాలు సేకరించి విలీనానికి మద్దతుగా గ్రామసభను ముగించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గ్రామ ప్రజలే లేకుండా గ్రామసభ నిర్వహించిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు తక్షణమే ప్రజలకు సమాచారం అందించి మరో గ్రామసభ నిర్వహించి గ్రామపంచాయతీ విలీన ప్రక్రియలో ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నిర్ణయం తీసుకోవాలని వారు ఉన్నతాధికారులను కోరారు ఈ సమావేశంలో మల్లెల భాస్కర్ రెడ్డి గోపవరం బాలుడు లు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటన వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం శూన్యం

ప్రొద్దుటూరు జూలై 16 ప్రభావతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన వల్ల కేవలం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఈ పర్యటన వల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనం శూన్యమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. గురువారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మంత్రి లోకేష్ పర్యటనపై స్పందించారు. ప్రొద్దుటూరుకు లోకేష్ రావడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, సభల్లో జగన్‌ను విమర్శించడం తప్ప కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని చెప్పుకోలేకపోతున్నారని ఆరోపించారు. జగన్‌ను క్యాన్సర్ గడ్డగా అభివర్ణించడం సరికాదని, ఆయన రాయలసీమ రత్నమని రాయలసీమ ప్రజలకు ఆయన ఒక సంపద అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో జగన్‌పై ఆరోపణలకు ఆధారాలు లేవని స్పష్టమైనా పదేపదే విమర్శలు చేయడం తగదన్నారు. చంద్రబాబు, లోకేష్‌లు అసూయ, అధికార అహంకారంతోనే జగన్‌పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. నిజంగా రాయలసీమకు క్యాన్సర్ గడ్డ చంద్రబాబేనని అన్నారు. రైతుల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలు తీసుకొచ్చిందని, కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. జగన్ రాయలసీమ రత్నమా.. కాదా అనే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమని రాచమల్లు సవాల్ చేశారు.

## పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా విజయ్‌కుమార్

బద్వేలు, జూలై 16 ప్రభాతవార్త:



బద్వేల్ మండలం అనంతరాజుపురం గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (శిడీవీ)గా సుంకే విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గత 11 సంవత్సరాలుగా గోపవరం మండలంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై బదిలీ అయి అనంతరాజపురం పంచాయతీకి నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సుంకే విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, ప్రజల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## లింగ వివక్ష నిర్మూలనకు అందరి సహకారం అవసరం

పులివెందుల, జూలై 16 ప్రభాతవార్త :

పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం సమర్థవంతమైన అమలుపై సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఖాజా మొనుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొనుద్దీన్ మాట్లాడుతూ, ఆడ శిశువుల రక్షణ, లింగ సమానత్వ సాధనలో పి.సి. !! పి.ఎన్.డి.టి. చట్టం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో బాలికల పట్ల సానుకూల దృక్పథం పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీకాంత, ఆర్ ఎంఓ డాక్టర్ నవీన్ కుమార్, భాకరాపురం నాగరిగుట్ట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు శాంత కుమార్, డాక్టర్ స్నేహ ప్రత్యూష, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నరేష్‌తో పాటు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, లింగ వివక్షను పూర్తిగా నిర్మూలించడం, బాలికల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సమావేశంలో పాల్గొన్న సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ దిశగా ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ లక్ష్మీకాంత

# బీసీలందరూ కలిసి ఉంటే కలదు సుఖం..

కడప కార్పొరేషన్ జూలై 16 ప్రభాతవార్త:

బీసీల ఐక్యత కోసం, బీసీల సంక్షేమం కోసం, బీసీల ఉన్నతి కోసం పాటు పడాలని, బీసీలకు సంక్షేమ పథకాల అందే విధంగా అన్ని బీసీల సంఘాల వారు కృషి చేయాలనీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి కోరారు. అలాకాకుండా ఒక సంఘం పైన మరొక సంఘం బురద చల్లడ భావ్యం కాదని తెలిపారు. గురువారం కడప జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి, బీసీ భవన్ స్థితిగతులను వివరించారు. బీసీ భవన్ పై కొందరు వ్యక్తులు చేసిన నిరాధారమైన ఆరోపణలపై వాస్తవాలను ఆధారలతో వివరించమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ భవన్ బీసీల కోసం బీసీ సంక్షేమం కోసం బీసీ సంక్షేమ సంఘం మనకు జిల్లా కలెక్టర్ కేటాయించడం జరిగింది. బీసీలు అందరు ఐక్యతగా ఉంటేనే పదవులు, రాజ్యాధికారం లభిస్తుందన్నారు. బీసీ భవన్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ రాజకీయ నాయకులను ఎంతోమంది బీసీ నాయకులు కలిసి సాధించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనటువంటి బీసీ భవన్ కడప జిల్లాలో ఉండడం మనకెంతో గర్వ కారణమన్నాడు. ఇలాంటి బీసీ భవన్‌లో ఏ సంఘం నాయకులైన కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు ఇందుకు ఎటువంటి అభ్యంతరం లేదు . బీసీ భవన్ కోసం కృషి చేయడం మన ధర్మం. బి శివం ఆర్థిక లావాదేవులన్నియు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరుగుతున్నవి ఇది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకుడు రామ్మూర్తి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు చేలో రవి నరసింహులు, మునిరత్నం గౌడ, జిల్లా కోశాధికారి మునుగోలు శ్రీనివాసులు, నగర కమిటీ అధ్యక్షుడు గురువు హరికుమార్ ప్రధాన కార్యదర్శి మేకల సురేంద్ర, ఉపాధ్యక్షులు గొడుగు సూర్యుడు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్య ఉద్యోగుల సంఘం జిల్లా చైర్మన్‌గా సాదు వెంకటేశ్వర్లు నియామకం

బద్వేల్ జులై 16 : ప్రభాతవార్త



కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ (రూరల్) అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, మరియు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు, కడప జిల్లా ఆర్య వైశ్య ఉద్యోగుల సంఘం జిల్లా చైర్మన్‌గా పోరుమామిళ్లకు చెందిన ఆరోగ్యశాఖ ఉద్యోగి మరియు సామాజిక సేవకుడు సాదు వెంకటేశ్వర్లు నియమితుల య్యారు,ఈ నియామక పత్రం అందుకున్న సాదు వెంకటేశ్వర్లుకు ఆర్య వైశ్య సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు మరియు స్థానికుల నుండి హర్షం వ్యక్తమవుతోంది. సాదు వెంకటేశ్వర్లు ఆరోగ్యశాఖలో ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తూనే, మరోవైపు ఆర్య వైశ్య సంఘాల్లో అత్యంత చురుకైన పాత్ర పోషిస్తున్నారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా విభిన్న సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, కష్టాల్లో ఉన్న తోటి వారికి అండగా నిలవడంలో ఆయన ఎల్లప్పుడూ ముం దుంటారు, జిల్లా చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన వల్లంకొండు వెంకటరమణ మరియు జిల్లా కమిటీ వారికి సాదు వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ఆర్య వైశ్య ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధనతో పాటు సేవా కార్యక్రమాలు మరింత ముమ్మరంగా సాగుతాయని సంఘ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దువ్వూరు, జూలై 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు, జిల్లెల్ల, చిన్న సింగనపల్లె గ్రామాలలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా శుక్రవారం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజకుమార్ తెలిపారు. 33కేవీ సబ్ స్టేషన్ సంబంధించి విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, అలాగే సబ్ స్టేషన్లలో నిర్వహణ తదితర వాటిని మరమ్మత్తులు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అంతరాయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

## 24 వరకు బీమా పొడిగింపు

దువ్వూరు, జూలై 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రైతులకు వాతావరణ ఆధారిత భీమా పథకాన్ని ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండలంలో అరటి, చీని, బత్తాయి, వేరుశనగ, పత్తి సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ముందు 15వ తేదీ వరకు భీమా చేసుకొనే అవకాశం ఉండేదని, ఈనెల 24వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు. అవసరమైన రైతులు తమ ధ్రువీకరణ పత్రంతో పంటల భీమా చేసుకోవచ్చని తెలిపారు.

## నా రాజకీయ ఎదుగుదలలో వరద పాత్ర శూన్యం

ప్రొద్దుటూరు జూలై 16 ప్రభాతవార్త




ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నా రాజకీయ ఎదుగుదలలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాత్ర శూన్యమని కేవలం రామేశ్వరం ప్రజలు తన మేనమామ విజయముని రెడ్డి ఆశీస్సులతోనేనని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తనపై స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. తన రాజకీయ ఎదుగుదల, పదవులు ఎవరి దయాదాక్షిణ్యాలతోనూ రాలేదనిని, ప్రజల విశ్వాసంతోనే నాయకునిగా ఎదిగానని స్పష్టం చేశారు. వ్యక్తి నీతి, నిజాయితీని ప్రజలే నిర్ణయిస్తారని రాచమల్లు అన్నారు. తన గురించి తానే గొప్పగా చెప్పుకోవడం కంటే ప్రజలు ఇచ్చే గుర్తింపే నాయకుడికి అసలైన గౌరవమని వ్యాఖ్యానించారు. 1998లో తనను కౌన్సిలర్‌గా గెలిపించింది రామేశ్వరం ప్రజలేనని తెలిపారు. తన మేనమామ దివంగత పాతకోట విజయభాస్కర్ రెడ్డి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానంతో తనకు ఆదరణ లభించిందని, ఆ ప్రజాభిమానానికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఆస్తి కొనుగోలు విషయంలో కొందరిని ఒత్తిడికి గురిచేసి వెనక్కి పంపించారని ఆరోపిస్తూ, తన వ్యాఖ్యలు తప్పని నిరూపిస్తే క్షమాపణలు చెప్పేందుకు సిద్ధమని సవాల్ చేశారు. తనపై గతంలో నమోదైన కేసులపై స్పందిస్తూ, అవి ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా ఎదుర్కొన్నవేనని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాల కారణంగానే కేసులు నమోదయ్యాయని అన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కావని, ప్రజల విశ్వాసమే నాయకుడి అసలైన ఆస్తి అని రాచమల్లు పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే వారికే చరిత్రలో గుర్తింపు ఉంటుందన్నారు.

## మహిళా మోర్చా అధ్యక్షురాలిగా అఖిల కుమారి భాయ్ బాధ్యతలు స్వీకారం

ప్రొద్దుటూరు, జులై 16, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు నగరం1 మహిళా మోర్చా అధ్యక్షురాలిగా యాదవ్ అఖిల కుమారి భాయ్‌ను నియమించారు. పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా మోర్చాను మరింత బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు. గత 15 సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్న అఖిల కుమారి భాయ్ పార్టీ సిద్ధాంతాల ప్రచారంతో పాటు మహిళా సాధికారతకు కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సి.వి. జయలక్ష్మి, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటరాముడు, జిల్లా అధికార ప్రతినిధి గౌరీ శంకర్, ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న, ఉపాధ్యక్షులు రవిశంకర్, కార్యదర్శులు సతీష్, హరికృష్ణ, మురళీమోహన్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## షైనింగ్ స్టార్ అవార్డుకు నారాయణ హైస్కూల్ విద్యార్థినులు

వేంపల్లె జూలై 16 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రదానం చేసే షైనింగ్ స్టార్ అవార్డుకు వేంపల్లెలోని నారాయణ హైస్కూల్ విద్యార్థినులు కంభం కీర్తన (587 మార్కులు), దాసరి కీర్తన (579 మార్కులు) ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్ర ప్రభుత్వ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డుకు ఎంపికైన విద్యార్థినులను కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డ్స్‌కు శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థినులు

వేంపల్లె జూలై 16 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమానికి వేంపల్లిలోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు జూటూరు రజిత, కె. షైనీ రోషిణి ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. తమ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు ఈ అవార్డులకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన బోధన ఫలితంగానే ఈ గౌరవం దక్కిందన్నారు. అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, బి. చైతన్య రెడ్డి ఎంపికైన విద్యార్థినులు జూటూరు రజిత, కె. షైనీ రోషిణిలను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

## మదనపల్లె సమస్యలను పరిష్కరించాలి

సిపిఐ నాయకులు డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మదనపల్లె, జులై 16 ప్రభాతవార్త :

మదనపల్లెకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మురళీలు డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం విచ్చేస్తుండడం పట్ల మదనపల్లెకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను పున:ప్రారంభించాలన్నారు. కడప-బెంగుళూరు రైల్వేలైన్‌ను ప్రారంభించాలన్నారు. పట్టణానికి అవుట్ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. మదనపల్లెకు జిల్లా ఇచ్చామని చెప్పడమే ఓ రకమైన మోసం అన్నారు. కూటమి ప్రభుత్వం మదనపల్లెకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బిటి కళాశాలను యూనివర్శిటిగా చేస్తామని చెప్పి చేయడం లేదన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతోనైనా మదనపల్లె సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదవకుమార్, విజయ్, హరికుమార్‌లు పాల్గొన్నారు.

## రాజంపేట ఎంఈఓగా నారాయణరావు

రాజంపేట, జూలై 16 ప్రభాతవార్త

రాజంపేట మండల విద్యాశాఖాధికారి గా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర సహా ఉపాధ్యాయులు సామలనారాయణ ని రాజంపేట మండల విద్యాశాఖాధికారి1 గా నియమించారు. ఈమేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఓబులవారి పల్లె మండల విద్యాశాఖాధికారి శివరామిరెడ్డి, చిట్వేలి మండల విద్యాశాఖాధికారి ఖాజా హుస్సేన్, రాజంపేట మండల విద్యాశాఖాధికారి 2 దాసరి సుబ్బరాయుడు, రిటైర్డ్ మండల విద్యాశాఖాధికారి రఘునాథ రాజు, ఎం ఐ ఎస్ జిలానీ, కంప్యూటర్ ఆపరేటర్ సురేష్, ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, రఘునాథ్, రమణమూర్తి, శివయ్య, సోమశేఖర్, జమాల్ బాషా, హరి ప్రసాద్, లింగప్ప నాయుడు పాల్గొన్నారు.

## సహాయ సంచాలకులుగా రాజకిషోర్ రెడ్డి బాధ్యతలు

బద్వేలు అర్బన్, జూలై 16, ప్రభాతవార్త

బద్వేలు ఏరియా పశువైద్యశాలలో సహాయ సంచాలకులుగా డా.యం.రాజకిషోర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ డైరెక్టర్ కార్యాలయం నుండి ప్రమోషన్ పై వచ్చిన ఆయన కడప జిల్లా సంయుక్త సంచాలకుల కార్యాలయంలో పనిచేసి ఉన్నారు. కడప జిల్లాకు చెందినవారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, వ్యాక్సినేషన్లు, పశువులకు సకాలంలో చికిత్స, గర్భధారణ నూదులు చేయడం ద్వారా రైతుల ఆదాయం పెంపునకు కృషి చేయాలని ఆదేశించారు. సిబ్బంది ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన డాక్టర్ నాగభూషణం పదోన్నతి పై కర్నూల్ జిల్లా బనవాసి వీర్య ఉత్పత్తి కేంద్రానికి బదిలీ అయ్యారు.



# డెంగీ జ్వరాల నియంత్రణలో మూడు పద్ధతులు పాటిద్దాం : డిఎమ్ఓ

పీలేరు జూలై 16 ప్రభాతవార్త

డెంగీ జ్వరాలను నియంత్రణ చేయడం లో మూడు పద్ధతులు పాటిద్దాం అని జిల్లా మలేరియా అధికారి రామచంద్ర రెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి ఖాళీలుల్ల ఖాన్ అన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా మదనపల్లి అర్బన్ పరిధిలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు వాటి పర్యవసానాలు మరియు శుక్రవారమును పొడి దినముగా పాటించడం వల్ల కలుగు ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఫలితంగా విద్యార్థులు అవగాహన కలిగి ఇంటికి వెళ్లిన తరువాత వారి తల్లితండ్రులుకు దోమల నియంత్రణ పైన వారు నేర్చుకున్నది వారి కుటుంబ సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది అన్నారు. ఇలా చెప్పడం వల్ల ఎక్కువ మందికి అవగాహన కల్గుతుంది అన్నారు. ఈ సందర్భంగా డిఎమ్ఓ. రామచంద్ర రెడ్డి మాట్లాడుచు ఈ ఐదు(డెంగీ, మలేరియా, ఫైలేరియా, చీకున్ గున్య, మెదడు వాపు) రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం. తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కను గుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు దోమల నివారణా చర్యలుపైన వివరించారు. 1.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం 2.చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. 3.పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. 4.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి 5.నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి. 6.ధోమతెరలు వాడాలి 7.కిటికీలకు మెష్ కొట్టించాలి. 8.ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. 9.ప్రతీ రోజు ఇంటిలో సాయంత్రం లైట్స్ వేసినప్పుడు తలుపులు, కిటికీలు మూసివేయాలి. 10.కాలువలలో చెత్తవేయరాదు. గర్భవతులు, బాలింతలు, పది సంవత్సరాలు లోపు పిల్లలు, అరవై సంవత్సరాలు పైబడిన వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ కనుక ఈ వర్గానికి చెందిన వారు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి. సబ్ యూనిట్ అధికారి ఖాళీలుళ్ళాఖాన్ దోమ లార్వాలను కలిగిన నీటిని బాటిల్ లో పట్టి విద్యార్థులు కు లార్వా లను చూపించారు. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ధోమలపై దండయాత్ర విజయవంతం అవుతుంది అన్నారు. ముక్యంగా మూడు పద్ధతులు పాటించాలి అవి చెక్, క్లీన్, కవర్ అన్నారు. నిల్వ నీటి లో లార్వాలు ఉన్నాయోమో చెక్ చేయాలి ఉంటే క్లీన్ చేయాలని, నీటి నిల్వ లపై మూతలు పెట్టాలని అన్నారు. ఈ సంవత్సరము తీమ్ మూడు పద్ధతులు పాటిద్దాం (చెక్, క్లీన్, క్లోజ్ ). అనంతరం ప్లకార్డ్స్ ప్రదర్శన చేస్తూ కరపత్రాలు ఆవిష్కరణ చేసి పంపిణీ చేశారు. విద్యార్థులు నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. ఎమ్. ఓ. రామచంద్ర రెడ్డి, డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి ఖాళీలుళ్ళాఖాన్, హెల్త్ అసిస్టెంట్స్ కిరణ్, సురేంద్ర మరియు ఏ. ఎన్ ఎమ్‌లు ధనలక్ష్మి, సొదాండి, ఆశాకార్యకర్త కమలమ్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మలేరియా అధికారి రామచంద్ర

## గోదాములను పరిశీలించిన అధికారులు

దువ్వూరు, జూలై 16, ప్రభాతవార్త:

మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఉన్న గోదాములను జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కడప వ్యవసాయ మార్కెట్ ఆర్జెడి ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరు మండలంలో 10 గోదాములు ఉన్నాయని గురువారం గుడిపాడులో 2, దువ్వూరులో 1 పరిశీలించామన్నారు. ప్రతిరోజు రెండు గోదాముల చొప్పున తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు గోదాముల్లో ఎన్ని నిల్వలు ఉన్నాయి, రికార్డుల్లో ఉన్న నిల్వలకు గోదాములో ఉన్న నిల్వలకు ఏమైనా తేడాలు ఉన్నాయా అని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గోదాములో ఉంచిన నిల్వలు రైతులవా ఏమైనా వ్యాపారస్తులకు చెందినవా అని కూడా తనిఖీలు చేస్తున్నామన్నారు. గోదాముల నిర్వహణ, స్టాక్, రికార్డులు తదితర వాటిని సక్రమంగా నిర్వహించాలని యజమానులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఏడి నరేంద్ర, మైదుకూరు మార్కెట్ యార్డ్ సెక్రటరీ రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.



### వేగంగా రూపుదిద్దుకుంటున్న

# టీడీపీ జిల్లా కార్యాలయం

**నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి**

**నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని సూచన**



పులివెందుల, జూలై 16, ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కడప జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మితమవుతున్న తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా కార్యాలయ భవన నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి సంబంధిత నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఈ నూతన కార్యాలయం ఒక స్ఫూర్తి కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ ఆధునిక కార్యాలయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, పర్యవేక్షకులకు సూచించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి మాట్లాడుతూ, కడప జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పార్టీ కార్యకలాపాలకు ఇది ప్రధాన కేంద్రంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాబివుల్లా, మీడియా కోఆర్డినేటర్ జనార్దన్, నాయకులు కర్నాటి అమర్‌తో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ అక్రమాలపై మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు

కలసపాడు, జూలై 16 ప్రభాతవార్త:

మండలంలో డీ.కే.టీ. భూముల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రమంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుక వచ్చిన టీడీపీ యువ నాయకుడు అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా అధికార ప్రతినిధి చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రహ్లాదరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం కలసపాడులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కలసపాడు మండలంలో ప్రభుత్వ, డి.కె.టి. భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలు, కబ్జాల అంశాన్ని లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ అంశంపై స్పందించిన మంత్రి లోకేష్ పేదల హక్కులను కాలరాసే వారిని ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేసినట్లు సమాచారం.

### నందిపల్లె చెరువుకు చేరిన

# కృష్ణా జలాలకు జలహారతి



వేంపల్లె జూలై 16 ప్రభాతవార్త

నందిపల్లె చెరువుకు కృష్ణా జలాలు చేరిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కృష్ణా జలాలకు జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి నందిపల్లె చెరువును పరిశీలించి, సాగునీటి పంపిణీ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. కాలువల శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే వేంపల్లె పాపాగ్ని నదికి కూడా కృష్ణా జలాలు చేరనున్నాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెయిల్ ఎండ్ వరకు సాగునీరు అందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహమ్మద్, షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, యాసిన్, గంగాధర్ రెడ్డి, రాజా నాయక్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మతో పాటు పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కంచర్లపాలెం కుంటను పరిశీలించిన తెలుగు గంగ అధికారులు

మైదుకూరు, జూలై 16, ప్రభాతవార్త:

వనిపెంట ప్రాంతంలోని బ్రహ్మంసాగర్ కాల్వ అనుబంధ కంచర్లపాలెం కుంట నుంచి ఉబికి వస్తున్న నీటి సమస్యను పరిశీలించేందుకు తెలుగు గంగ అధికారులు గురువారం రైతులు, రైతు నాయకులతో కలిసి కుంటను సందర్శించారు. దాదాపు పదేళ్లుగా ప్రతి ఖరీఫ్ సీజన్‌లో కంచర్లపాలెం కుంట నుంచి ఉబికి వచ్చే నీటి కారణంగా సుమారు 3,000 ఎకరాల్లో సాగు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ నాయకత్వంలో బాధిత రైతులు తెలుగు గంగ ప్రాజెక్టు జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారికి వినతి సమర్పించగా, దానికి స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ప్రాజెక్టు డివిజనల్ ఇంజనీర్ డి.ఈ. రామచంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్ వినయ్ కుమార్ రెడ్డి రైతులతో కలిసి కుంటను పరిశీలించి, సమస్యపై చర్చించారు. కుంట నుంచి ఉబికి వస్తున్న నీటిని నిలువరించే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఏవి. రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్, సామాజిక కార్యకర్త వేమలూరి మాలకొండయ్య, మాజీ సర్పంచ్ మూలే రాజగోపాల్ రెడ్డి, పడిగపాటి నారాయణరెడ్డి, మూలే రామచంద్రారెడ్డి, వెంకట్రాం రెడ్డి, రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, రమణారెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## పసుపు సాగులో యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పై అవగాహన సదస్సు




ఖాజీపేట, జులై 16 ప్రభాతవార్త

ఖాజీపేట మండలం, నాగసానిపల్లె గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో గురువారం పసుపు సాగుపై రైతుశిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఎం. హరిప్రసాద్, కె.వి కె ఊటుకూరు ఉద్యాన శాస్రవేత్త మానస గారు, ఉద్యాన అధికారి మైదుకూరు సి. రామకృష్ణ పాల్గొన్నారు. జిల్లా ఉద్యాన అధికారి బిందుసేద్యం, సేంద్రియ ఎరువుల వాడకం, ఎత్తు మడుల పద్ధతుల గురించి వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త మానసగారు పసుపు సాగులో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, జీవన ఎరువుల ప్రాముఖ్యత మరియు దుంపకుళ్ళు, దుంప పుచ్చు నివారణ కు తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ఉద్యాన శాఖ అధికారి ఉద్యాన శాఖ ద్వారా అందు రాయితీల గురించి, వెదురు సాగు గురించి, వివరించారు. ఈ కార్యక్రమంలో నాగసానిపల్లి గ్రామ ఉద్యాన సహాయకురాలు డి. జ్యోష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటనతో మదనపల్లెకు రానున్న మహర్ధశ : ఎమ్మెల్యే

మదనపల్లె, జూలై 16 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనతో మదనపల్లెకు మహర్థశ రానున్నదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 18న శనివారం ముఖ్యమంత్రి మదనపల్లె పర్యటనకు విచ్చేస్తున్నారని ప్రతి ఒక్కరూ విచ్చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చీకలబైలు, మేడిపల్లి వెంకటమ్మ చెరువు వద్ద జలహారతి పాల్గొంటారని అనంతరం బెంగుళూరురోడ్డులోని బిస్కెట్ ప్యాక్టరీకి ఎదురుగా ఉన్న మైదానంలో ప్రజావేధిక నిర్వహిస్తారన్నారు. జిల్లా కేంద్రమైన మదనపల్లెకు ముఖ్యమంత్రి పలు వరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మదనపల్లెను జిల్లా కేంద్రం చేయడం పట్ల ముఖ్యమంత్రిని అన్ని విధాల అభినందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలో తొలిసారిగా ముఖ్యమంత్రి మదనపల్లె పర్యటనకు విచ్చేస్తుండడం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పి, సబ్‌కలెక్టర్, సిఎం పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెకటేష్‌లతో కలసి ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణంలోని 35 వార్డుల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు సిఎం పర్యటనకు విచ్చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద, రామ్మూర్తినాయుడు, రఘుపతినాయుడు, కమలాకర్, చెంబుకూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తాం



కడప కార్పొరేషన్ జూలై 16 ప్రభాతవార్త:

ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు ఏపీ ఎన్జీజీఓస్ జిల్లా అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు కోరారు. జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. గురువారం కడప కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ చేరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కోశాధికారి టి శ్రీనివాసులు, సహా అధ్యక్షులు తిమ్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాల పుల్లయ్య, లక్ష్మీదేవి, సంయుక్త కార్యదర్శి పద్మనాభ రావు, జాయింట్ సెక్రెటరీ సుహాసిని, మహిళా విభాగం ఛైర్మెన్ కృష్ణకుమారి, కన్వీనర్ సునీత, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ అంకిరెడ్డి, వీరారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్లొమా విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమ నిర్వహణ

ప్రొద్దుటూరు, జూలై 16 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు గౌతమి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఫర్ ఉమెన్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సరం డిప్లొమా విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు అదనపు పోలీసు సూపరింటెండెంట్ విభు కృష్ణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ, లక్ష్యసాధన, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం, నిరంతర అభ్యాసం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థి దశలో అలవర్చుకునే మంచి విలువలు జీవితాంతం విజయానికి పునాది అవుతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎం. రామ సుబ్బమ్మ మాట్లాడుతూ కళాశాల ప్రత్యేకతలు, నాణ్యమైన బోధన, పరిశ్రమలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళిక, మెంటరింగ్ వ్యవస్థ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ప్లేస్మెంట్ శిక్షణ, ఇన్నోవేషన్ మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ కార్యకలాపాలు, మహిళలకు సురక్షితమైన విద్యా వాతావరణం గురించి వివరించారు. విద్యార్థినులు విద్యతో పాటు సాంకేతిక, సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని భవిష్యత్తులో ఉత్తమ ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కె. సి బాబమ్మ, చైర్మన్ లు సి. నాగూర్, బి. రవీంద్ర రెడ్డి లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన సాంకేతిక విద్యతో పాటు విలువల ఆధారిత విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేందుకు కళాశాల కట్టుబడి ఉందని తెలిపారు. తల్లిదండ్రులకు కళాశాల అకాడమిక్ విధానం, హాజరు నిబంధనలు, పరీక్షా విధానం, విద్యార్థి సంక్షేమ సేవలు, యాంటీ ర్యాగింగ్ చర్యలు, స్కాలర్షిప్పు, హాస్టల్, రవాణా మరియు ప్లేస్మెంట్ అవకాశాలపై డైరెక్టర్ సి. శైలూష అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్లొమా ప్రిన్సిపాల్ శ్రీ వై. ప్రకాశ్ రావు మాట్లాడుతూ, డిప్లొమా విద్య ప్రాముఖ్యత, సాంకేతిక విద్య ద్వారా లభించే ఉపాధి అవకాశాలు, పరిశ్రమలకు అనుగుణంగా రూపొందించిన బోధన విధానం, ప్రయోగాత్మక విద్య, క్రమశిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు లక్ష్యసాధనతో చదువుకుని కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




### షైనింగ్ స్టార్ అవార్డుకు

## ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

వేంపల్లి జూలై 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇచ్చే షైనింగ్ స్టార్ అవార్డుకు ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెంది షేక్ అప్నాన్ ఎంపికైనట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలియజేశారు. అప్నాన్ పదవ తరగతిలో 592 మార్కులు సాధించి మండల ఫస్ట్ సాధించిందని కరస్పాండెంట్ తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థిని అవార్డుకు ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందము హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.



## కుక్కల దాడిలో గాయపడిన జింక మృతి

ముద్దనూరు, జూలై 16 ప్రభాతవార్త:



ముద్దనూరు అటవీ రేంజ్ పరిధిలోని మైలవరం మండలం పెద్ద కొమ్మర్ల గ్రామంలో గురువారం కుక్కల దాడికి గురై తీవ్రంగా గాయపడిన ఓ జింకను రక్షించి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే రేంజ్ అధికారి ఓబులేసు ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన జింకను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చికిత్స కోసం తీసుకువస్తుండగా జింక ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని రేంజ్ స్థానిక కార్యాలయానికి చేర్చిన అనంతరం పశువైద్యులచే పోస్టుమార్టం నిర్వహించారు. అటవీ శాఖ అధికారులు నిబంధనల ప్రకారం జింక మృతదేహాన్ని దహనం చేశారని తెలిపారు.

### వ్యర్థాల నిర్వహణలో ప్రజారోగ్య రక్షణకు

# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

కడప, జూలై 16 ప్రభాతవార్త:

కడప నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడంతో పాటు ప్రజారోగ్య భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## వెంకటపల్లెలో గొర్రెల కాపరి హత్య ?

రాజంపేట, జూలై 16 ప్రభాతవార్త



గొర్రెల మేపుకునేందుకు వెళ్లిన వయకుడు దారుణ హత్యకు గురైన సంఘటన రాజంపేట మండలం వెంకటపల్లిలో జరిగింది. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు రాజంపేట రూరల్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..వెంకటపల్లె అరుంధతి వాడకు చెందిన మంగళ పూరి గంగయ్య (35) గురువారం ఉదయం గొర్రెలు మేపేందుకు వెళ్ళాడు. మధ్యాహ్నం భోజన సమయానికి గొర్రెలు మేకలు ఇంటికి వెళ్ళాయి. గంగయ్య మాత్రం వెళ్ళలేదు. గంగయ్య మూగవాడు కావడంతో అతన్ని వెతికేందుకు కుటుంబ సభ్యులు బయలుదేరారు. వెంకటపల్లి పొలాల్లో నాగేశ్వర్ నాయుడు అనే రైతు పొలాల్లోని కుంట బయట గంగయ్య చెప్పులు , కత్తి కనిపించాయి. దీంతో చుట్టుపక్కల వెతికారు. కుంటలోనే మృత దేహం లభించింది. మృత దేహం వెలికితీయడంతో రక్తమోడుతూ కనిపించింది. శరీరంపై గాయాలు కనిపించాయి. ఈ మేరకు గంగయ్య అన్న హరి తన తమ్ముని ఎవరో హత్య చేశారని, నిందితులను పట్టుకోవాలని మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మన్నూరు పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



### జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ

# వేగవంతంగా కొనసాగుతోంది

కడప, జూలై 16 ప్రభాతవార్త:

జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం విజయవాడ నుండి SIR నిర్వహణ, పురోగతిపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు. జిల్లాలోని 18,96,231 మంది ఓటర్లకు సంబంధించిన గణన పత్రాల పంపిణీని 100 శాతం పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ఇప్పటివరకు 16,46,067 గణన పత్రాలను డిజిటలీకరించి, 86.81 శాతం పురోగతి సాధించినట్లు వివరించారు. ఓటర్ల వివరాల ధృవీకరణలో భాగంగా 2,50,109 మంది ఏఎస్‌డీ (గైర్హాజరు, మరణించిన, శాశ్వతంగా నివాసం మార్చుకున్న తదితర) ఓటర్లను పునఃపరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా 1,12,679 నో మ్యాపింగ్ కేసులు, 3,40,730 లాజికల్ వ్యత్యాసాల కేసులను గుర్తించి పరిష్కార చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల ఫొటోల నాణ్యత మెరుగుదల, లోపాల సవరణ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ వంటి అంశాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లాలోని ఎన్నికల నమోదు అధికారుల (ఈఆర్‌వోలు)తో సమీక్షించారు.

## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత : పాపిజెన్ని రామకృష్ణారెడ్డి

కలసపాడు, జూలై 16 ప్రభాతవార్త :

ప్లాస్టిక్ వాడకం వల్ల ఏర్పడుతున్న తీవ్రమైన పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు, భావితరాలకు స్వచ్ఛమైన భూమిని అందించే ఉద్దేశంతో వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఐటిఐ కళాశాల ప్రాంగణంలో చేతి గుడ్డ సంచులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేడు మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలలో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ కవర్లు 500 సంవత్సరాల వరకు భూమిలో కుళ్లిపోవు. వాటి వల్ల భూగర్భజలాలు విషతుల్యమవుతున్నాయి. మన పొలాల్లో, చెరువుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి వ్యవసాయం దెబ్బతింటోంది. ఆకలితో అలమటించే పశువులు, పక్షులు ప్లాస్టిక్ ను ఆహారంగా తిని ప్రాణాలు కోల్పోతున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా మట్టిపై తనకున్న ప్రేమను ఆయన గుర్తు చేసుకున్నారు. ఖిఖిరైతుగా పుట్టిన ప్రతి ఒక్కరి తొలి బాధ్యత భూమాతను కాపాడటం. మన చేతులతో పంట పండించే భూమిని ప్లాస్టిక్ తో నాశనం చేయడం తగదు. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు ఒక గుడ్డ సంచి తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు వివేకానంద ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. మీరు రేపటి భవిష్యత్తు. మీరు మారితే సమాజం మారుతుంది. ప్రతి విద్యార్థి తమ ఇంట్లో, కళాశాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేందుకు ముందుండాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు పాపిజెన్ని యర్రారెడ్డి, లింగాల ఐటి ప్రిన్సిపాల్ వాసు బాబు, కళాశాల సిబ్బంది నాగేంద్ర, సుబ్బారెడ్డి, ఏ రంగయ్య, బి వీరయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

